# కిరాయిలు ఏ ప్రాతిపదికన ఇవ్వాలి..?

వరంగల్, ఆగస్టు 16,(జర్నలిస్ట్ వార్త):
నర్సంపేట పట్టణ కేంద్రంలోని జిల్లా హాస్పిటల్ పై రోజు రోజుకి విమర్శలు వ్యక్తమౌతున్నాయి. ఓ రోజు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను అమ్ముతున్నారు. మరో రోజు నాలుగు ఉద్యోగాలు ఇద్దరే పనిచేస్తున్నారు. వైద్య శాఖను బురిడీ కొట్టించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం భవిష్యత్తును ఉద్దేశించి నిర్మించిన గదులను ఏ ప్రాతిపదికన కిరాయిలకు ఇస్తున్నారు అన్న విషయం చర్చ సాగుతుంది. ఇలా అనునిత్యం నర్సంపేట జిల్లా ఆసుపత్రి పై విమర్శలతో పాటు పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. సుమారు 14 స్వెటర్స్ నిర్మించి అద్దె రూపంలో కిరాయిలకు ఇచ్చారు. కిరాయికి ఇచ్చిన స్వేటర్స్ కి అద్దె ఎంత తీసుకుంటున్నారు. ఎవరి ఆధ్వర్యంలో అద్దెకు స్వేటర్స్ ని పంపిణీ చేశారు. ప్రస్తుతం నర్సంపేట పట్టణ కేంద్రంలో ఓ రూము అద్దెకు తీసుకోవాలంటే దాదాపుగా 20 వేల రూపాయలు



కిరాయిలు నడుస్తున్నాయి. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న సామెతకు ఉన్న దర్శనంగా ప్రభుత్వ ప్రాపర్టీ అడిగేవారు ఎవరున్నారని ఏకాభిప్రాయంతో నిర్వాహకులు సేటర్స్ తనదైన శైలిలో కిరాయిలకు ఇచ్చారన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. హాస్పిటల్ నిర్వాహకులు సెటర్స్ కిరాయికి ఇవ్వడానికి మందు ఓ మధ్యవర్తినీ ఎంపిక చేసుకుని, తక్కువ ధరకు అంటే 7 వేల రూపాయలకు మాత్రమే ఒక్క స్వెటర్ చొప్పున అద్దెకు ఇవ్వాల్సిన అవసరమేముందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కిరాయికి ఇచ్చిన వాటిలో ఓ స్వేటర్ ఓ మెడికల్ షాపు వారికి ఇచ్చారు. చెప్పుకోదగ్గ విషయమేమంటే వారి వద్ద గత 7సం: రాలుగా రెంట్ తీసుకోవడమే లేదన్న ఆరోపణ వినిపిస్తుంది. పైగా వారికి కరెంటు బిల్లులు సైతం హాస్పిటల్ నిర్వాహకులే చెల్లిస్తున్నారన్న ఆరోపణ చర్చగా మారింది. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఇటు నిర్వాహకులు, అటు మధ్యవర్తులు చేతులు కలిపి తక్కువ ధరలకు కిరాయిలు ఇస్తూ, గుడ్విల్ కింద నెలసరి పేమెంట్ ముందస్తుగానే మాట్లాడుకుని రూములు కిరాయికి ఇవ్వడం జరిగిందన్న అనుమానాలు పట్టణ కేంద్రంలో చర్చనీయాంశంగా మారాయి. ఇలా ప్రభుత్వ ప్రాపర్టీని దారి మళ్లిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అపరిశుభ్రతకు నిలయం ప్రభుత్వ ఆసుపత్రి

## - భవనం ప్రక్కనే మురుగునీరు దర్శనమిస్తోంది





వర్ధన్నపేట, ఆగస్టు 16,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అపరిశుభ్రత దర్శనమిస్తుంది. ఓపివైపు కేఎంసీ భవనం ప్రక్కన మురుగునీరు నిదర్శనమైంది. వాతావరణం మార్పు చెందుతూ దోమల బారిన ప్రజలు నలిగిపోతున్నారు. ప్రస్తుతం అనారోగ్య సమస్యల భారీ నుంచి తప్పించుకోవడానికి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిని బాధితులు ఆశ్రయిస్తున్నారు. దాదాపుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఆయా ప్రాంతాల వారిగా అనేక అపరిశుభ్రత సమస్యలు ఎదురై విష జ్వరాల బారిన పడుతున్నారు. వచ్చిన సమస్యను బాగు



చేసుకోవడానికి ఆసుపత్రికి వెళితే కొత్త జబ్బు ఎదురయ్యే పరిస్థితి చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పరిశుభ్రత పనులపై కచ్చితమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నప్పటికీ ఫలితమే లేకుండా పోయిందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు నిదర్శనంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అపరిశుభ్రత రోగులను భయపెడుతోందని చెప్పవచ్చు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఓడిందంట్లుగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి తయారయింది. ఇప్పటికైనా సంబంధిత నిర్వాహకులు పరిశుభ్రత పనులు నిర్వహించి, బాధితుల పరిరక్షణకు పాటుపడాలని పలువురు కోరుతున్నారు.

# మందు నీరు త్రాగి దుక్కిటేద్దులు మృతి

## - బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి







రాయపర్తి, ఆగస్టు 16,(జర్నలిస్ట్ వార్త): క్రిమిసంహారక మందు నీరు త్రాగి దుక్కిటేద్దులు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని మైలారం గ్రామ పరిధిలోని చక్రుతండా చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం చక్రుతండాకు చెందిన రైతు బాదావత్ సామ్య వరి పంటకు ఉపయోగించేందుకు తన ఇంటిలోని బకెట్ నీటిలో యూరియా కలిపారు. ఇతరత్రా అవసరాల నిమిత్తం వారు ఇంటినుంచి బయటికి వేళ్ళారు. నీటిలో యూరియా కలిపిన సంగతి గమనించని రైతు తల్లి చిలకమ్మా తమకున్న మూడు దుక్కిటేద్దులకు క్రిమిసంహారక మందు కలిపిన నీటిని మూడు ఎద్దులకు అందించింది. ఆ నీటిని త్రాగిన దుక్కిటేద్దుల అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలుపుతున్నారు. మృతి చెందిన దుక్కిటేద్దుల విలువ సుమారు 1 లక్ష 50 వేల రూపాయలు ఉంటాయని చెబుతున్నారు. ఆర్థికంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



రాయపర్తి, ఆగస్టు 16,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ మదిపెద్ది నాగార్జున, సెక్రటరీ బండి రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి నాగరాజు, మడిపెద్ది నరేష్, బండి రఘు, మెరుగు గణేష్, బక్క ఆనంద్, మెరుగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, ఆగస్టు 16,(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూర్ వాసుదేవ రెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మృతుని పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ పరామర్శలో మండల నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి, వల్లపు కుమార్, కేసని వెంకట్ రెడ్డి, ఉపేంద్రర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంచారపు హరినాథ్, పాల శ్రీను, రావుల వెంకట్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటాం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ బ్యూరో, ఆగస్టు 16,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాస్థాయి, ప్రైవేట్ క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్, డెంగ్యూ కేసుల నివారణపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి చైర్మన్ హోదాలో హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ క్లినిక్, పోలీ క్లినిక్ ఆసుపత్రులు తప్పని సరిగా నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబ్ లు, హాస్పిటల్స్, వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, (ఐ) క్లినిక్ లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని ఆసుపత్రులు, క్లినిక్ లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. లేనిచో పెనాలిటీలు, సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రతీ క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్, ఆస్పిటల్స్, అటు సెంటర్లను కూడా తనికీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునునని తెలిపారు. ఆర్ఎంపీ, పిఎంపి వైదులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదు, కేవలం ప్రథమిక చికిత్స మాత్రమే అందించాలన్నారు. ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని, అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందులు నిల్వ ఉంచుకోరాదని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలలో ఆయుష్ వైద్యులని డ్యూటీ మెడికల్ ఆఫీసర్ గా కానీ (లేదా) వైద్యం చేయడానికి ఎవరిని నియమించుకోకూడదు, ఒకవేళ నియమించుకున్నచో చట్ట ప్రకారం అటువంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎస్ ఎం జి ఈ టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాతే ప్రాక్టీస్ లేదా పని చేయడం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది విదేశీ వైద్యులు ఎస్ ఎం జి ఈ పరీక్షా పాస్ కాకుండానే హాస్పిటల్స్ లో పని చేస్తున్నారని, ప్రాక్టీస్ చేస్తున్నారని వారి దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏర్పాటు చేయబడిన ప్రత్యేక బృందాల తనిఖీల్లో వైద్యులు పాస్ కాకుండా, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా పని చేస్తున్నటైతే ఆ హాస్పిటల్స్ యాజమాన్యం, వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హోమ్, ఆస్పిటల్, ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయు ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో




రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలాన్నారు. ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలి, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వారి, వారి ఇన్స్టిట్యూట్స్ లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు.

ప్రతి ఆసుపత్రి, నర్సింగ్ హోమ్ నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలన్నారు. లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

ఇండికేషన్ ఉన్న కేసులకు మాత్రమే సి-సెక్షన్ కాన్పులు చేయాలి, అనవసరంగా ఇది ఇండికేషన్ కాకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే వైద్య అధికారులు కేసు పరీక్షించి అనవసరంగా సి సెక్షన్ చేసిన హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎంటిపి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబంధనలకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో ఎబార్షన్ చేయాలని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు ఎబార్షన్ చేస్తే, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల చేసిన ఎబార్షన్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో అందించాలని కోరారు.

జబ్బుతో వచ్చిన పేషెంట్లకు తప్పనిసరిగా వారికి అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రిలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు. మలేరియా, డెంగ్యూ, టీబీ, ఎయిడ్స్ వంటి వ్యాధులు సోకిన వారి వివరములు ప్రతినెలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలపాలని కోరారు. జిల్లాలో తనిఖీ బృందాలు నిరంతరం క్లినిక్ లు, ఆస్పత్రులు, తనిఖి చేస్తుంటాయని అన్నారు. తనిఖీకి అధికారులకు అనుమతుల ధ్రువపత్రాలు సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు, ధరల వివరాలు, చూపించవలెనని కోరారు. ఈ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను నేటి నుండి అమలు చేస్తామని అన్నారు. ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పి సి పి ఎన్ డి టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటరమణ, పిపిటి ప్రెజెంటేషన్ చేసి, జిల్లాలో ఉన్న డెంగ్యూ కేసుల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఎంజీఎం, సీకేఎం కంటి దావకాన సూపరరింటెండెంట్లు, ఐఎంఏ ట్రెజరర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రైవేట్ ఆస్పిటల్స్ వైద్యులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

